

# (ప్ర)ముఖ చిత్రం

విశ్వామిత్ర సమాసం వేదకాలం నాటిది. నిజానికిది 'విశ్వామిత్ర' కావాలి. కాని వ్యాకరణ సూత్రాలకు అతీతంగా ఏర్పడే అతి కొద్ది సమాసాల్లో 'విశ్వామిత్ర' ఒకటే (పురుషామృగ కూడా అలాంటిదేనట) ఇది వ్యాకరణంలోను, భాషలోను అధికారమున్న పండితులను, అడిగి తెలుసుకున్న విషయం. 'విశ్వామిత్ర' సమాసంలాగే 'విశ్వామిత్ర' (ముందు బ్రహ్మర్షి అనే మాట కూడా ఉంది. ఇది వివాదాస్పదమే) చలన చిత్రం కూడా అనేక ప్రమాణాలనూ, పరిధులనూ, అతిక్రమించడం విశేషమె.

అధికారంలో ఉన్న ఏ రాజకీయ నాయకుడూ గతంలో ఇలాంటి కార్యకలాపాలలో పాల్గొన్న దాఖలా లేదు. ఎన్.టి.ఆర్. అంతటి వాడే ఎమ్.జి.ఆర్. (అంతకంటే ఎక్కువేమో కూడా). ఆయన కూడా ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆర్భాటంగా ఒక చిత్ర ప్రారంభోత్సవం జరిగింది. కానీ అంతటితో నే ఆగిపోయింది.

మూడు గంటలు నడిచే విశ్వామిత్ర సినిమాలో పట్టుమని పది నిమిషాలపాటు కూడా కనబడని మేనక వేషం గురించి ఎన్నో ఊరింపులు, ఊహలు నెలల తరబడి జరగడం మరో విశేషం. అన్నట్టు మీనాక్షీ శేషాద్రిని ఇకపై మేనకా శేషాద్రి అనొచ్చునని ఒక పత్రికా రచయిత ఛలోక్తి (?) విసిరాడు.

'బ్రహ్మర్షి విశ్వామిత్ర' సెట్లోకి నేషనల్ ఫ్రంట్ నాయకులంతా తరలి రావడం ఒక వార్త కాగా, రాష్ట్ర సమస్యలను పట్టించుకోకుండా మేనకతో నృత్యం చేయడానికి ముఖ్యమంత్రి తహతహ లాడుతున్నాడని రాజీవ్‌గాంధీ తన ఎన్నికల ప్రచారానికి అనధికారంగా శ్రీకారం చుట్టడం కూడా విశేషమే.

రాష్ట్ర మంత్రి మండలి సభ్యుడు మాత్రమేకాక అఖిల భారత ('అంతర్గోళ' అంటే నష్టమేమి ?) ఎన్.టి.ఆర్. అభిమాన సంఘపు వ్యవస్థాపకాధ్యక్షుడు కూడా అయిన శ్రీపతి రాజేశ్వర్‌గారు చేసిన పబ్లిసిటీగూడ - పోస్టర్లు, బానర్లు, స్వాగత ద్వారాలు వగైరా – విశేషమే. క్షమించాలి. నేషనల్ ఫ్రంట్ నాయకులను కూడా ఆ అభిమాన సంఘ సభ్యులుగా రాజేశ్వర్‌గారు గుర్తించారని ఇప్పుడే బోధపడుతోంది.

విశ్వామిత్రుడు బ్రహ్మర్షి కావడానికి చేసిన తపస్సు కంటే బ్రహ్మర్షి విశ్వామిత్ర తీయడానికి ముఖ్యమంత్రి చేసిన తపస్సు మాత్రం తక్కువేం కాదు. లక్ష్యం నోట్లకా? ఓట్లకా? మొదటిది ఖాయం. రెండోది.... మనం ఊహించ వద్దు

# ఇది రాచకొండ దశరధరామయ్య్య కథ






# మృత్యుస్పర్శ !

గాజు అద్దాల ఛాంబర్ లోంచి బయటకు వచ్చాడు మూర్తి. మూర్తి బయటకు వచ్చేటపుడు తలుపు క్ర్రున చప్పుడయింది. మూడర్తిని అసహనంగా ఉంది. చిన్న చప్పుడును సైతం తట్టుకోలేకుండా ఉన్నాడు ఇప్పుడు అతనికి కావలసిందల్లా అంబాసిడర్ బూట్ల చప్పుడు.

రాజు ఎప్పుడు అంబాసిడర్ బూట్లే తొడుగుతాడు. డబ్బున్నా లేకపోయినా పరపతి ఉన్నా అడుక్కు తింటున్నా రాజు రాజాధి రాజులాగే బ్రతుకుతుంటాడు. అదిగో ఆ రాజుతోనే మూర్తికి పని పడింది. బ్యాంకు కష్టమర్లు ఎవరూ ఆ మాట నమ్మరు. మూర్తి లక్ష్మి బ్యాంకు మానేజర్. లక్ష్మి బ్యాంకులో తన కార్య సాధన కోసం అతడు రాజులాంటి దివాలా కోరు మనిషితో పొత్తు పెట్టుకున్నాడంటే ఎవ్వరూ నమ్మరు. కానీ మూర్తికి తప్పదు.

ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టలేడు. అయినప్పటికీ తను పనిచేస్తున్న బ్యాంకును తానే మోసగించబోతూ రిస్క్ తీసుకోవడం. ఎందుకని మూర్తి కాస్త దూరమే వెళ్ళాడు. అందుకే రాజులాంటి వాడిని ఆశ్రయించడం.

నిజానికి రాజు చేయవలసిందల్లా వెరి సింపుల్. అతడి పేరు మీద ఓ సేఫ్టీ లాకరు లక్ష్మి బాంకులో తీసుకోవాలి. అంతే! తరువాత వ్యవహారమంతా మూర్తే చూసుకుంటాడు.

మూర్తిని అంబాసిడరు బూట్ల టకటకలు స్పృహలోకి తెచ్చాయి.

తలతిప్పి చూశాడు మూర్తి.

రాజు బూట్ల టకటక చప్పుడు చేసుకుంటూ పోర్టికో లోంచి బాంకు భవనంలోకి అడుగు పెట్టాడు.

"రా.... నీ కోసమే చూస్తున్నాను" అంటూ భుజం మీద చేయి వేసి రాజును తన ఛాంబర్‌లోకి తీసుకు వెళ్ళాడు మూర్తి. ఇద్దరూ



## అక్క కడుపులో తమ్ముని జననం

వినడానికి నమ్మ శక్యం కాకపోవచ్చు. కానీ రోమ్‌లో ఓ అమ్మాయి తన సోదరునికి జన్మనిచ్చింది. ఓ మహిళకు కేవలం ఆడపిల్లలే. జన్మించేవారు. డాక్టర్ల సహాయంతో ఆవిడ తన భర్త శుక్రకణాలను 20 ఏళ్ళ తన కూతురి గర్భంలోకి పంపే ఏర్పాటు చేసింది. ఆ కూతురు ఓ మగ పిల్లవాణ్ణి కన్నది. ఈ చర్య రోమ్‌లో పెద్ద దుమారాన్ని లేపింది. ఆ సోదరి కడుపులో సోదరుడు పుట్టడం దిగ జారిన నైతిక విలువలకు పరాకాష్ఠ అని పలువురు గగ్గోలు పెడుతున్నారు.

— ఎమ్

కుర్చీల్లో సెటిలయ్యారు.

"ఏం తీసుకుంటావ్?" అడిగాడు మూర్తి.

"పదివేలు!" అంటూ కుర్చీలో వెనక్కి వాలాడు రాజు.

"టూ మచ్! నీ పేరు మీద లాకరు తీసుకుందకు పదివేలా బాంకు మానేజరు నయ్యుండి మరో మార్గం వెతుక్కోలేననుకున్నావా! రాజు భుజాలు చరుచుకున్నాడు.

"నువ్వు వెర్రివాడివి కాదు. నువ్వే నా పని చేసుకో గలిగితే నా సాయం ఎందుకు తీసుకుంటావ్! అంటే నాకు కొన్ని లక్షల రూపాయల బెనిఫిట్ కలగవచ్చు! అఫ్‌కోర్స్! కలగక పోనూ వచ్చు.

బట్ ఐ డోంట్ బాదర్! నాక్కావలసిందల్లా సింపుల్‌గా ఓ పదివేలు."

మూర్తికి మండుకొచ్చింది.

"రాజును నమ్మితే వాడేమిటిలా అడ్డదిడ్డంగా మాట్లాడుతాడు. అఫ్టాల్! ఒక లాకరును అతడి పేరు మీద తీసుకోవడానికి పదివేలా! అది తను పనిచేసే బాంకులో! తన మేనేజర్ షిప్ కింద ఎంత అవమానం. వాళ్ళే చిన్న సహాయం కోరేసరికి వాడెంత ఎడ్వాంటేజ్ తీసుకుంటున్నాడు!"

"ఏమిటాలోచిస్తున్నావ్! నా కవతల అర్జంటు పనుంది."

అన్నాడు రాజు.

మూర్తికి ఊపిరి సలపలేదు.

ఆల్‌రైట్ పదివేలిస్తాను అయితే ఆ తరువాత నువ్వు ఏ విషయంలోనూ కలుగ చేసుకో కూడదు. కలుగ చేసుకుంటే —"

"నాకు తెల్సు మూర్తీ మరో పదివేలు ఖర్చుపెట్టి నా అడ్రస్ లేకుండా చేస్తావ్!"

"వెరీగుడ్!"

టేబులు డ్రాయిరు తెరిచాడు మూర్తి. పూర్తి చేసిన అప్లికేషన్ ఫారాలు రాజుకందించాడు.

మూర్తి చెప్పమన్నచోటల్లా రాజు సంతకాలు చేశాడు.

మూర్తి గాడ్రేజ్ సేఫ్‌లోంచి ఓ పాకెట్ తెరచి ఓ తాళంచెవి రాజు కందించాడు. తాళంచెవి మీద నెంబరు తొమ్మిది అని రాసుంది.

"లక్కీ నంబర్!" నవ్వాడు మూర్తి.

"ఎవరికీ? నాకు పదివేలే! నీకెంతో."

"స్టాప్ దట్ నాన్సెన్స్! లాభమో నష్టమో ఆలోచించవలసింది నేను"

రాజు వెకిలిగా నవ్వాడు.

మూర్తి డ్రాయర్ సొరుగులోంచి ఓ వంద రూపాయల కట్ట తీసి రాజుకందించి "లెక్క పెట్టు అన్నాడు.

"అక్కర్లేదు..... నిన్ను నమ్ముతాను !"

"నమ్మకమక్కర్లేదు... ఇలాంటి వ్యవహారాల్లో ఒకరి నమ్మకంతో వేరొకరికి పనేంటి. నేను మాత్రం ఈ క్షణం నుండి నిన్ను నమ్మను !"

రాజు ఆ మాటలు వింటూ మౌనంగా తలూపాడు. కరెన్సీ నోట్లు లెక్క పెట్టి ఫాంటు జేబులో ఉంచుకున్నాడు.

"ఒక్కసారి లాకర్ తెరిచి చూడు" అన్నాడు మూర్తి.

కాలింగ్ బెల్ నొక్కి బోయ్‌ని పిలిచాడు.

"లాకరు నేనెందుకు తెరవడం ?" లేవబోయాడు రాజు.

ఫర్వాలేదు నువ్వు అప్పుడప్పుడూ వచ్చి నాలుగైదుసార్లు లాకర్ ఆపరేట్ చెయ్యాలి. ఆ తరువాత లాకర్ విషయం మరచిపోవాలి. పద !" అంటూ బయల్దేర దీశాడు.

రాజు కాదనలేదు.

బోయ్ లాకర్ రూము తలుపు తెరిచాడు.


## 'జ్యోతి' పాఠకుల కోసం వార్షిక చందా పధకం.

మామూలుగా 12 నెలలు 'జ్యోతి' మీకు రూ.72.00 మార్కెట్లో దొరికితే ఈ చందాదారుల పథకం ద్వారా రూ.60లకే మీకు పోస్టు ద్వారా ఇంటికందుతుంది. అలాగే 'జ్యోతి' ప్రచురించే ప్రత్యేక సంచికలు ఉచితంగా అదనంగా లభిస్తాయి. 12 నెలల 'జ్యోతి' ప్రచురించే ప్రత్యేక సంచికలు ఉచితంగా, అదనంగా లభిస్తాయి. 12 నెలల 'జ్యోతి'లను తెప్పించుకునే పాఠకులు తమ పైన్ని. డి.డి. లేదా చెక్ లేదా మనియార్డరు ద్వారా క్రింది చిరునామాకు పంపండి.

'జ్యోతి' (ఇంటింటి మాసపత్రిక)
సర్క్యులేషన్ మేనేజర్.
ఇంటింటి మాస పత్రిక.
పోస్‌బాక్స్ నెం.1824. చిక్కడపల్లి.
హైదరాబాద్ - 20




మూర్తి తనదగ్గరున్న మాస్టర్ కీ లాకర్ నెంబరు తొమ్మిదితో పెట్టి తిప్పాడు. రాజు తనదగ్గరున్న తాళం కూడా లాకరుకున్న రెండవ హోల్‌లో పెట్టి తిప్పాడు. లాకరు తలుపు తెరుచుకుంది. ఆ విధంగా రెండు తాళాలూ ఆపరేట్ చెయ్యకపోతే ఏ బ్యాంకు లాకర్లూ తెరుచుకోవు. ఆ విషయం రాజుకు తెలుసు.

మూర్తి లాకరు రూంలోంచి బయటకు వచ్చి తన ఛాంబర్‌లోకి వెళ్ళి కూచున్నాడు. అయిదు నిమిషాల తర్వాత రాజు కూడా బయటకొచ్చి మూర్తికి సాల్యూట్‌చేసి పోర్టికోలోకి బూట్లు చప్పుడు చేసుకుంటూ వెళ్ళిపోయాడు.

లాకరు నెంబరు తొమ్మిది తాళం చెవిని సరెండరు చేసి సంతకాలు పెట్టి వెళ్ళిపోయాడు రాజు.

లాకరు తీసుకోవడానికి లాకరు తిరిగి బాంకు వారికి అప్ప చెప్పడానికి మధ్య వ్యవధి ఓ నెలరోజులు మాత్రమే ఈ నెలరోజుల్లోనూ రాజు లాకరులో వేసిందీ లేదు. తీసిందీ లేదు. లాకరు అద్దె క్రింద ఓ వందరూపాయలు మాత్రం ఖర్చయింది.

రాజు వెళ్ళిపోయేముందు మూర్తి ఛాంబర్‌లోకి ఎవరో పెద్ద మనిషి ప్రవేశించాడు.

రాజు ఆ వ్యక్తిని ఎగాదిగా చూసి మనసులోనే చిన్నగా నవ్వుకున్నాడు. ఆ తర్వాత మూర్తి దగ్గర శెలవు తీసుకుని బయటకు వెళ్ళిపోయాడు.

"...న్ మిస్టర్ సీతాపతి నిన్న మీరు వచ్చి సమయానికి బాంకులో లేను. మా ఎకౌంటెంట్ చెప్పాడు. ఇంతకీ తమరే పని మీద వచ్చారు. చెప్పండి సార్!" వినయంగా అడిగాడు మూర్తి.

"నాకో లాకరు కావాలి!" అన్నాడు సీతాపతి

"...మాత్రం దానికి తమరు రావాలా సార్!"

"ఎవరైనా రావల్సిందే కదా! నాకు ఉమ్మడి పేర్లు మీద ఉంటూ ఎవరైనా ఆపరేట్ చేసే విధానంలో ఓ లాకరు కావాలి."

"ఎవరెవరు?"

నేను, నా భార్య !"

"ఓ తప్పకుండా ఆ విధంగానే ఏర్పాటు చేస్తాను."

"ఇద్దరికి రెండు తాళం చెవులు కావాలి."

సారీ మిస్టర్ సీతాపతీ. బాంకు వారు ఒకే తాళం చెవిస్తారు. మాస్టరు 'కీ' నా దగ్గరుంటుంది. మీరు సంతకాలు చేసి మీలో ఎవరొచ్చినా సరే లాకర్ ఆపరేట్ చేసుకోవచ్చు. అయితే నాకు మీ ఇద్దరితోనూ ముఖ పరిచయముండాలి."

"తప్పకుండా"

మూర్తి అతనికి లాకరు నెంబరు తొమ్మిది ఏర్పాటు చేశాడు. ఆ రోజు సాయంకాలం సీతాపతి భార్య కోటేశ్వరి బాంకుకు వచ్చి తనను తాను పరిచయం చేసుకుంది.

"మీరొక్కరే వచ్చారు. మీరు సీతాపతిగారితో కలిసి రావలసింది. మిమ్మల్ని ఆయనే స్వయంగా నాకు పరిచయం చేయడం అవసరం." అన్నాడు మూర్తి.

"లేకపోతే మీ బ్యాంకు రూల్సు ఒప్పవా ?" ప్రశ్నించింది కోటేశ్వరి.

మూర్తి అవునన్నట్లు గా తలూపాడు.

అరగంట తర్వాత సీతాపతితో కల్సి వచ్చింది.

"సారీ మీకు ట్రబులిచ్చినట్లున్నాను." నొచ్చుకున్నట్లుగా అన్నాడు మూర్తి.

"ఫర్వాలేదు. మీనియమాలు మీవి. వాటిని గౌరవించడం మా ధర్మం." అంది కోటేశ్వరి.

## భోజనం ఇలా చెయ్యండి

మనం రకరకాల పాత్రల్లో భోజనం చేస్తాం కానీ ఇత్తడి కంచంలో ఆహారం తీసుకోవడం వల్ల చర్మరోగం, వాతం మొదలైనవి కలగకుండా నిరోధిస్తుంది. వేడి, పయిత్యం రాకుండా కాపాడుతుండి. రాగి పాత్రల్లో భోజనం చేయడం వల్ల వేడి, పయిత్యం, కఫం పోగొడుతుంది. గుండె, గర్భంలోని రోగాలతోపాటు, విషాహరణం కూడా జరుగుతుంది. కళ్ళకు కూడా చాలా మంచిది.

వెండిపాత్రలో భోజనం చేయడంవల్ల మూత్ర రోగాలన్నీ సర్వుమణిగిపోతాయి. వాతం, పయిత్యాలు పోతాయి. బంగారు పాత్రలో భోజనం చేయడంవల్ల దేహారోగ్యంతోఏవారోగ్యంతోపాటు జుత్తు బాగా బలంగా ఉంటుంది.

పి.కృష్ణాధిశేషు.

కోటీశ్వరికి తొమ్మిదో నెంబరు లాకరు తాను అందించాడు మూర్తి.

కోటీశ్వరి "లక్కీ నంబర్!' అంటూ తాళం చెవి అందుకుంది. ఆ మా వింటూనే చిన్నగా నవ్వాడు మూర్తి.

కోటీశ్వరి, సీతాపతీ ఇద్దరూ శలవు తీసుకొని బయటకు వెళ్ళిపోయారు.

మూర్తి ఛాంబర్‌లోంచి బయటకు చూశాడు.

కోటీశ్వరి, సీతాపతి వేరే కార్లు డ్రైవ్ చేసుకుంటూ వెళ్ళిపోయారు.

మూర్తి చిటికె వేశాడు. 'భార్యాభర్తలిద్దరిమధ్యా మాటా మంతన లేదు. కానీ వాళ్ళకో ఉమ్మడి లాకరు కావలసి వచ్చింది. ఎందుకబ్బా' మూర్తి ఆలోచించడం మొదలు పెట్టాడు. వాళ్ళిద్దరి మధ్యా ఏకాభిప్రాయం లేకపోవడం తనకెంత వరకూ లాభకరమో బేరీజు వేసుకోవడంలో నిమగ్నమైపోయాడు.

"ఈ బేరీజులోకి రాజుగాడిని రాకుండా చూసుకోవాలి. రాజు అనే కౌన్ కిస్కా తన బ్యాంకులో తొమ్మిదో నెంబరు లాకరు తీసుకున్నట్లు, అందుకోసం సీలు ఓపెన్ చేసి తొమ్మిదో నెంబరు లాకరు తాళం ఇచ్చినట్టు సాక్ష్యం సృష్టించడానికి తనకు పదివేల రూపాయలు ఖర్చయ్యాయి." అనుకుంటూ టెలిఫోన్ డైరక్టరీ తెరిచి సీతాపతి నెంబర్ వెతికాడు మేనేజర్ మూర్తి సూలువుగానే దొరికింది ఫోన్ నెంబరు.

రింగ్ చేశాడు మూర్తి.

కొన్ని క్షణాల తర్వాత రిసీవరెత్తినట్టు చప్పుడయ్యింది.

బ్యాంకు మేనేజరు మూర్తిని మాట్లాడుతున్నాను." అన్నాడు మూర్తి.

అవతలివైపు కొన్ని క్షణాలు నిశ్శబ్దం రిసీవర్‌ను ఎవరికో అందించినట్టయ్యింది.

"ఎవరు?" అని కాబోలు రిసీవరు అందుకొనే వాళ్ళు అడుగు తున్నట్టున్నారు.

అలా అడిగిన గొంతు ఆడగొంతే.

"ష్‌ష్‌ష్.... మూర్తి అని లక్ష్మీ బాంకు మానేజర్! నువ్వు మాట్లాడు...." ఆమె రిసీవరుకి చెయ్యి అడ్డం పెట్టక పోవడంతో అంతకు ముందు ఆమెకు రిసీవరందించిన మొగవాడి గొంతు వినిపించింది మూర్తికి.

ఆ మగ గొంతు గుర్తు పట్టడం మూర్తికి ఏమంత కష్టం కాలేదు.

ఆ గొంతు రాజుది.

* * *

"నువు వస్తావని నాకు తేల్సు!" నవ్వాడు రాజు.

"మూర్తి నుదురు చిట్లించాడు. రాజు తనకు అడుగడుగునా అడ్డం పడేలాగా ఉన్నాడు. వాడిని రంగంలోకి లాక్కు వచ్చిందీ తానే ఎంత పొరపాటు పని చేశాడో తల్చుకుంటే మూర్తికి తనమీద తనకే కోపం ముంచుకు వస్తోంది.

"సీతాపతిగారు నీకెలా తెలుసు!" అడిగాడు మూర్తి.

"సీతాపతిగారేమిటి! సీతాపతిగాడు.".

"ఆయన పెద్ద మనిషని నా నమ్మకం! బ్యాంకు వ్యవహారాల్లో అలాంటి పెద్ద మనిషి కస్టమర్ అయి ఉండటం మంచిదనుకుంటాను."

"వాడు పెద్ద మనిషా! వాడిని పెద్ద మనిషన్నందుకు నువ్వు త్వరలో చింతిస్తావ్!"

"మూర్తి వికారంగా నవ్వి ఆ మాట కొన్నే సీతాపతి నీకంటే పెద్దమనిషై ఉంటాడు!" అన్నాడు.

"పెద్ద మనిషంటే నీ దృష్టిలో డబ్బున్న మనిషేకదా!"

"నా దృష్టిలో కాదు. బ్యాంకు దృష్టిలో!"

"వాడిదగ్గర నయాపైసా ఆస్తి లేదు!"

"నాన్సెన్స్ ఆస్తి లేనివాడు కారెలా మెయిన్‌టెయిన్ చేస్తున్నాడు నువ్వు చెప్పు!"

"వెరీగుడ్!"

"అసలు నీకూ వాళ్ళకూ సంబంధం ఏమిటి?"

"కోటీశ్వరి నాకు దూరపు బంధువు"

"ఈ జిట్....."

"నమ్మా నమ్మకపో....!"

"వాళ్ళింట్లో చేరి నువ్వే చేస్తుంటావ్?"

"పెద్ద గుర్రానికి పళ్ళు తోముతుంటాను. ఏమిటా ప్రశ్న! మూర్తి, నువ్వు బాంకులో పనిచేస్తున్నావన్నమాటే కాని నీ కసలు తలకాయ లేదనుకో. ఆవిడ తాలూకా ఆస్తి వ్యవహారాలు నేను చూస్తుంటాను."

"కోటీశ్వరికి ఆస్తి ఉంది. ఆల్‌రైట్ అది సీతాపతిది కాదా!"

"సీతాపతి రకరకాల కంపెనీల్లో షేర్స్ కొని దివాలా తీశాడు. వేకపోతు గాంభీర్యంతో ఇదంతా కప్పి పుచ్చి ఇప్పుడు కొత్త పథకం వేస్తున్నాడు."

"ఏమిటా కొత్త పథకం!"

అది తెలిస్తే ఇంకేం!"

ఇంత వరకూ వచ్చాక ఇక దాచి ఉంచడం మూర్తి వల్ల సాధ్యం కాలేదు. సేఫ్టీ లాకరు కావాలని సీతాపతి వచ్చిన సంగతి చెప్పాడు.

"వాడి బొంద లాకర్లో ఏం దాస్తాడు. తిరుపతి వెళ్ళి వచ్చి ఆ తల నీలాలు దాచుకోవాలి అదైనా తిరుపతి దేవస్థానం వాళ్ళు వస్తే!"

మూర్తి గుటక వేశాడు.

"రాజు నాటకమాడటం లేదు కదా!

బికారిగాడికి లాకరెందుకు?

మూర్తికి కళ్ళముందు తళుక్కుమంది.

లాకర్ సీతాపతి ఒక్కడి పేరు మీద లేదు జాయింటుగా కోటీశ్వరి పేరు కూడా ఉంది. కోటీశ్వరి ఆస్తి ఏ రూపంలో ఉంది! రాజును అడిగితేనో--

వద్దు ఇప్పటికే వాడికి ఓవర్ అడ్వాన్టేజ్ ఇచ్చాడు.

బేరర్ వచ్చాడు.

రాజు సైగ చేయబట్టే వచ్చాడు బేరర్. అతడిని కొంత సేపటి వరకూ రావద్దని రాజే చెప్పాడు.

ఫుల్ బోటిల్ విస్కీ ఆర్డరిచ్చాడు రాజు.

మూర్తి ఇంకా ఆలోచనల్లో కొట్టు మిట్టాడుతున్నాడు.

విస్కీ, సోడా బాటిల్స్ వచ్చాయి.

"ఫుడ్ ఏం తెమ్మంటారు సర్!" అడిగాడు

బేరర్.

"రెండు చికెన్ బిర్యానీ...."

"వద్దు రాజా.... లైట్‌గా కృప్తు చాలు. మూర్తికి భయంగా ఉంది. రాజాగాడి గుప్పిట్లోకి వెళ్ళిపోవడంలేదు కదా తాను !"

"ఏమో.... వాడు తన దగ్గర పదివేలు కొట్టేశాడు. అందుకే ఈ పార్టీ చేస్తున్నాడేమో—

"కమాన్ మూర్తీ చెయ్యి కలుపు !"

"ఎందుకు రాజా !"

"సీతాపతిగాడు లాకర్ తీసుకోవడంలో మర్మమర్థమయింది. అదీ భార్యాభర్తలిద్దరి పేరు మీద ఉంది కదూ !"

"నీకెలా తెలుసు !"

"ఊహించాను"

"మూర్తి మరలా గుటక వేశాడు.

రాజా నమ్మకద్రోహి! కోట్శ్వరి చేరదీసినందుకు ఆమెకే టోపీ వేస్తున్నాడు.

"ఎలా ఊహించానో చెబుతాను" అటు ముందుకు వాలి అతడి చెవులో గుసగుసలాడాడు.

మూర్తి కళ్ళు పెద్దవయ్యాయి.
రాజా ఘటికుడు.

లాకర్ నంబరు తొమ్మిదికి ఓ డూప్లికేట్ తాళం తయారు చేయించమన్నాడు. పూర్ ఫెలో! ఆ పని తనిది వరకే చేశాడు.

ఎందుకొచ్చిన గొడవ !

తలూపితే పోయిందికదా !

"వెరీగుడ్.... అదే గనక వీలైతే మనకన్నా అదృష్ట వంతులు మరింకెవరుండరు. లాకర్ రెండు తాళాలు మన దగ్గరే ఉంటాయి. టైం చూసి చెబుతాను ఆ తర్వాత...." అంటూ కన్ను గీటాడు రాజా.


ఈసారి మూర్తి నోరావులించాడు.

ఇద్దరూ బాటిల్ మీద దాడి చేశారు.

బిరియానీ సుఖంగా గొంతు దిగుతోంది.

## జ్యోతిష్య ఫలితాలు — 1

మిగతా 81 పేజీలో




పక్కింటివారితో కలహ ప్రసంగాలు జరగవచ్చు.

యవ్వన




జీవితములో పోగొట్టుకున్న యవ్వనము
నరముల బలమును తిరిగి పొందుటకు
ఇతర చికిత్సల వలన ప్రయోజనము
పొందక విసుగు చెందినవారు సంపూర్ణ
సుఖము పొందుచున్నారు!

భారత ఆయుర్వేద వైద్యములో నిపుణత పొందిన
కవిరాజ్ డా॥ డి. హనుమంతరావు (GOVT REGD)
మహంకాళి వీధి, సికింద్రాబాదు

సలహాలకై రు 10.రూ_ మందుల ఖర్చులు ప్రత్యేకం
సంప్రదించు వేళలు
ఉదయం: 8 నుండి 12. మ.గ.లు 2-6 వరకు
ఆదివారం: ఉదయం 8_12 వరకు

శాస్త్రీయమైన ఆయుర్వేద పద్ధతులతో
చికిత్స చేయబడును



### 'ఏ' సినిమా

"ఏరా నానీ సినిమాకని వెళ్ళిన వాడివి తిరిగొచ్చేశావేమిట్రా?" అడిగింది తల్లి పదేళ్ళ పుత్రరత్నాన్ని.

"అంతా మోసం మమ్మీ. పేపర్లో ఆ సినిమా 'ఏ' సర్టిఫికెట్ అని వేశారు. తీరా అక్కడకు వెళ్ళాక తెలిసింది. అది. 'యు' సినిమా అని. వళ్ళు మండి వెనక్కొచ్చేశాను." టకాటకా చెప్పాడు నాని.